జీవో నెం.46 ను రద్దు చేస్తాం

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట టౌన్, డిసెంబర్ 25: జీవో నెంబర్ 46ను ప్రభుత్వం త్వరలో రద్దు చేసే అవకాశాలున్నాయని అచ్చంపేట ఎమ్మెలే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలీస్ అభ్యర్థి మన్నాన్ అడిగిన ప్రశ్నకు ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 46 ద్వారా గ్రామీణ ప్రాంతాల పోలీస్ అభ్యర్థులు ఇబ్బందులకు గురైనట్లు తెలిపారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. దీనిపైన ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. సమావేశంలో నాయకులు గంగపురం రాజేందర్‌తది తరులు పాల్గొన్నారు.

సాగునీటి కాల్వ మరమ్మతు

బిజినేపల్లి, డిసెంబర్ 25 : మండలంలోని పాలెంలో చెరువు కింద ఉన్న పంటలకు నీరందించే సాగునీరు కాల్వను సర్పంచ్ లావణ్య నాగరాజు మరమ్మతు చేయించారు. పనులను గత పది రోజులుగా ఇరువైపులా కంపచెట్లు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి చెత్తాచెదారంతో పేరుకుపోయింది. దీనికితోడు కాల్వ పూడుకుపోవడంతో సాగునీరు పంటలకు అందించేందుకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో సర్పంచ్ రూ.2 లక్షలు తనసొంత డబ్బులు ఖర్చుచేసి కాల్వ పనులను చేయించారు. దీంతో చెరువుకింద పంటలు సాగు చేస్తున్న రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైద్యశిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే

తెలకపల్లి, డిసెంబర్ 25 : మండలంలోని పెద్దపల్లిలో సోమవారం యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ శిబిరంలో పాల్గొన్న వైద్య బృందం గ్రామస్తులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. అనంతరం సీజీఎం చర్చిలో క్రిస్మస్ వేడుకలో పాల్గొని క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు.

క్లాస్‌మెట్ క్లబ్ డివిజన్ అధ్యక్షుడిగా మురళి

అచ్చంపేటటౌన్, డిసెంబర్ 25: క్లాస్‌మెట్ క్లబ్ డివిజన్ అధ్యక్షుడిగా పెద్ది మురళి ఎన్నికయ్యారు. సోమవారం పట్టణంలోని క్లబ్ కార్యాలయంలో రాఘవేందర్ ఆధ్వర్యంలో డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, కోశాధికారిగా కొట్ర రమేశ్, ఉపాధ్యాక్షుడిగా జూలూరి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

మనువాదాన్ని మట్టుబెట్టాలి

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 25 : మనువాదాన్ని మట్టుపెట్టి రాజ్యాంగాన్ని రక్షించుకుందామని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటికాశన్న పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మనుధర్మ శాస్త్ర పత్రాలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశంలో సామాజిక అసమానతలను సృష్టించి, వివక్షతలకు కారణమైనది మనుధర్మ శాస్త్రమేనని ఆశాస్త్రీయమైన మనుధర్మాన్ని మంటల్లో దగ్ధం చేశామన్నారు.కార్య క్రమంలో బక్కకృష్ణ, అంతటి వెంకటయ్య పాల్గొన్నారు.

ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్‌గా యాదయ్య

నాగర్‌కర్నూల్‌టౌన్, డిసెంబర్ 25 : నాగర్‌కర్నూల్ ఇన్‌చార్జి కమిషనర్‌గా యాదయ్య బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన కమిషనర్ జయంత్‌కుమార్‌రెడ్డి అనారోగ్య సమస్యలతో సెలువుపై 15 రోజులు వెళ్లడంతో అతని స్థానంలో మున్సిపల్ మేనేజర్‌గా ఉన్న యాదయ్యకుఇ న్‌చార్జిగా బాధ్యతలు అప్పజెప్పారు.

బాలల ఆశ్రమంలో పుస్తకాల పంపిణీ

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 25 : ఆరక్షిత బాలలకు జ్ఞాన వికాస భారతి అందించే చిన్న సాయం భవిష్యత్తులో ఎంతో పెద్దసాయంగా నిలుస్తుందని జ్ఞాన వికాసభారతి ఫౌండర్ బ్రహ్మచారి అన్నారు. జ్ఞానసరస్వతీ ఆలయ ప్రాంగణంలోని బాలలకల్యాణ ఆశ్రమంలో క్రిస్మస్ సందర్భంగా విద్యార్థులకు సోమవారం నోట్ పుస్తకాల పంపిణీ చేశారు. ఈసందర్భంగావిత రణదాత ఉమాదేవిదంపతులని అభినందించారు.

రూ.2లక్షల రుణమాఫీ అమలు చేయాలి

కొల్లాపూర్, డిసెంబర్ 25: కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి రూ.2లక్షల రుణమాఫీని వెంటనే అమలుచేయాలని సీపీఎం మండల కార్యదర్శి బీ.శివవర్మ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ గ్రామ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు రుణమాఫీ, రైతు బంధు పైనే మొదటి సంతకం చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేటికీ అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో ఎండీ సలీం పాల్గొన్నారు.

వాసవీక్లబ్ కార్యవర్గం ఏర్పాటు

కల్వకుర్తి, డిసెంబర్ 25 : వాసవీ, వనితాక్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. వైస్ ప్రెసిడెంట్ రమేశ్‌బాబు, డైరెక్టర్ కల్వ హరికృష్ణ, కో ఆర్డినేటర్ రమేశ్ ఆధ్వర్యంలో కార్యవరాన్ని ఎన్నుకున్నారు. రీజియన్ చైర్మన్‌గా సత్యనారాయణ, అధ్యక్షుడిగా శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు, కోశాధికారిగా అశోక్‌కుమార్, వనితా క్లబ్ అధ్యక్షురాలిగా లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మి, కోశాధికారిగా ధనలక్ష్మిలను ఎన్నుకున్నారు.

కొనసాగుతున్న ధనుర్మాస పూజలు

ధనుర్మాస పూజలో పాల్గొన్న భక్తులు

బిజినేపల్లి,డిసెంబర్ 25 : మండలంలోని పాలెంలో అలివేలు మంగసమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు సోమవారం కొనసాగాయి. ఆలయ ప్రధానార్చకుడు రవి రామానుజచార్యులు మాట్లాడుతూ స్వామి వారికి తెల్లవారుజామున సుప్రభాత సేవ,తదితర పూజలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో అర్చకులు జయంతు, శుక్లాచార్య, భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రజలు శాంతిమార్గంలో పయనించాలి

- ఘనంగా క్రిస్మస్ పండుగ
- క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, మాజీఎమ్మెల్యేలు,

అచ్చంపేటలో సందేశం ఇస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు

అచ్చంపేట రూరల్/ అచ్చంపేట టౌన్, డిసెంబర్ 25 : ప్రజలు శాంతిమార్గంలో పయనించాలని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పలు చర్చిల్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రిస్టియన్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఎదైనా సమస్య ఎదురైతే ప్రశాంతంగా ఉండడం ద్వారానే సరైన మార్గం లభిస్తుందని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహాగౌడ్, జెడ్పీటీసీ రాంబాబునాయక్, కౌన్సిలర్ అంతటిశివ, అమీనొద్దీన్, శంకర్, బాలరాజు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి, డిసెంబర్ 25 : యేసుక్రీస్తు మార్గంలో నడుస్తూ విశ్వశాంతిలో పాలు పంచుకోవాలని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానికంగా ఉన్న చర్చిలలో క్రిస్టియన్స్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమాలకు జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్‌తో కలిసి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి క్రైస్తవులకు తినిపించారు.

వెల్దండలో..

వెల్దండ, డిసెంబర్ 25 : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ పండుగను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుండాల గ్రామంలోని ఎంబీ నజరేతు చర్చిలో పాస్టర్ జోసఫ్, మండల కేంద్రంలో పాస్టర్ డేవిడ్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, డిసెంబర్ 25 : మండలంలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

బిజినేపల్లిలో...

బిజినేపల్లి, డిసెంబర్ 25 : మండలంలోని మంగనూరు, బిజినేపల్లి, పాలెం, గంగారం తదితర గ్రామాల్లో ఎంబీ చర్చిలో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.

అమ్రాబాద్‌లో...

అమ్రాబాద్, డిసెంబర్ 25:అమ్రాబాద్, పదర మండలాల్లో క్రైస్తవులు సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. జీసస్ జనన వృత్తాంతాన్ని ఫాస్టర్స్ వివరించారు. కార్యక్రమంలో ఫాస్టర్స్, మత పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో..

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 25 : జిల్లా కేంద్రంలోని ఎంబీ చర్చి ఆధ్వర్యంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జోసెఫ్ పాల్గొన్నారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, డిసెంబర్ 25 : మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ నిర్వహించారు.

వంగూరులో..

వంగూరు, డిసెంబర్ 25 : మండలంలోని వివిధ గ్రామాల్లో క్రైస్తవులు సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని మిట్టసదగోడు, వెంకటాపూర్, డిండిచింతపల్లి, గాజర, కోనేటిపూర్, కోనాపూర్‌తో పాటు పలు గ్రామాల్లో క్రిస్మస్ సందర్భంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్నారులు పాటలను ఆకట్టుకున్నాయి.

కల్వకుర్తిలో క్రైస్తవులకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి



తాడూరులో క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

మమ్మాయిపల్లిలో క్రిస్మస్ ట్రీ వద్ద చిన్నారి

క్రిస్మస్ శుభాకాంక్షలు

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 25 : సోమవారం క్రిస్మస్ పండగని జిల్లాలో క్రైస్తవులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారని కలెక్టర్ ఉదయ్‌కుమార్ ప్రజలకు సోమవారం ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, డిసెంబర్ 25: పట్టణంలోని చుక్కాయపల్లి కాలనీ ఎంబీ చర్చి, పెంట్లవెల్లి రోడ్డు, పీజీ కాలేజీ సమీపంలోని, జంగాల వీధిలోని చర్చి, మండలంలో చింతలపల్లి,కుడికిళ్ల,ఎన్మన్‌బెట్ల గ్రామాల్లోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ప్రార్థనలు చేసి క్రీస్తు బోధనలను వినిపించారు.

కోడేరు మండలంలో..

కోడేరు, డిసెంబర్ 25: మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈసందర్భంగా కోడేరు, ఎత్తం, రాజాపూర్, ఖానాపూర్, ముత్తిరెడ్డిపల్లి గ్రామాలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు కృష్ణయ్య, పుట్టపాగ మోజెస్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో...

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 25: మండలంలోని కల్వకోల్, మరికల్, వెన్నచర్ల, పెద్దకొత్తపల్లి తదితర గ్రామాల్లో క్రిస్టియన్లు సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మరికల్ గ్రామంలోని చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎంపీపీ ప్రతాప్ గౌడ్ పాల్గొని కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు సత్యం చిన్నయ్య, మాజీ ఎంపీటీసీ దండు నర్సింహ, ఉపసర్పంచ్ జగన్ స్వామి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

లింగాల మండలంలో...

లింగాల, డిసెంబర్ 25: మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని చర్చిల్లో క్రైస్తవులు కేక్‌కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సింగిల్ విండో చైర్మెన్ హన్మంత్ రెడ్డి, ఎంపీపీ లింగమ్మ,జెడ్పీటీసీ నేజమ్మ,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధీర్‌గౌడ్ క్రైస్తవులకు శుభాకాంక్షలు

బల్మూరు మండలంలో..

బల్మూరు, డిసెంబర్ 25: మండలంలో క్రిస్టియన్లు సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామల్లోని చర్చిల్లో క్రిస్టియన్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

వంగూరు మండలంలో..

వంగూరు, డిసెంబర్ 25: మండలంలోని మిట్టసదగోడు,వెంకటాపూర్,డిండిచింతపల్లి,గాజర,కోనేటిపూర్,కోనాపూర్ తదితర గ్రామాల్లో క్రైస్తవులు సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునూంతల, డిసెంబర్ 25: మండలంలో క్రిస్టియన్లు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కొల్లాపూర్ ఎంబీ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలుచేస్తున్న క్రైస్తవులు

నాగర్‌కర్నూల్ ఎంబీ చర్చిలోస ందేశాన్ని ఇస్తున్న పాస్టర్ భాస్కర్

కల్వకుర్తి పట్టణంలో కేక్‌కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

ప్రతిమహిళా లక్షాధికారి కావడమే లక్ష్యం

- 2047 నాటికి భారతదేశం అభివృద్ధే ధ్యేయం
- కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ రాహుల్‌కౌశ్యప్

కేంద్ర పథకాలపై ప్రజలకు వివరిస్తున్న కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ రాహుల్‌కౌశ్యప్

తాడూరు, డిసెంబర్ 25 : 2047 సంవత్సరం నాటికి భారత ఒక మహాశక్తి వంతమైన దేశంగా నిలువనున్నదని, కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ రాహుల్‌కౌశ్యప్ అన్నారు. పథకాలను సద్వినియోగం చేసుకొని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి మహిళా లక్షాధికారి కావడమే ప్రధాని మోదీ ఉద్దేశమని పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అంతారం, ఐతోల్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి రాహుల్ కౌశ్యప్ హాజరై ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. భారత ప్రభుత్వం, రాష్ట్రాల భాగస్వామ్యంతో పారిశుధ్య సౌకర్యాలు, అవసరమైన ఆర్థికసేవలు, ఎల్పీజీ కనెక్షన్లకు ప్రాధాన్యత, పేదలకు గృహాలు, ఆహార భద్రత వంటి ప్రాథమిక సౌకర్యాలను అందించడానికి పథకాల ద్వారా సంతృప్త మిషన్‌లో చురుకుగా నిమగ్నమై ఉందన్నారు. పథకాల ప్రయోజనాలను అర్హులందరికీ అందేలా అవగాహన కల్పించడంతో పాటు కోట్లాది మంది పౌరుల నిర్లక్ష్య భావనను దూరం చేయడం ఈ యాత్ర లక్ష్యమన్నారు. 2047 నాటికి స్వావలంభన, అభివృద్ధి చెందిన భారత దేశం యొక్క లక్ష్యాన్ని సాధించాలన్నారు. కేంద్రం అమలుచేస్తున్న 17 పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, యూనియన్ బ్యాంక్ ఆర్ఎం వెంకటేశ్వర్‌రావు, ఎల్‌డీఎం కౌశల్‌కిషోర్, డీఆర్డీఏ పీడీ నర్సింగరావు, జిల్లానోడల్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఏపీడీ రాజేశ్వరి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

చిన్నారిని అభినందించిన మంత్రులు

చిన్నారి ఆరాధ్యను అభినందిస్తున్న మంత్రులు

కొల్లాపూర్, డిసెంబర్ 25: హైదరాబాద్‌లోని గచ్చిబౌలి అథ్లెటిక్ సేడియంలో ఆదివారం రాత్రి భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి కళా వైభవం పేరిట నిర్వహించిన లార్జెస్ట్ డ్యాన్స్ లెసన్‌లో కొల్లాపూర్‌కు చెందిన నాగరాజు మనుమరాలు చిన్నారి ఆరాధ్య పాల్గొని సభికులను మంత్రముగ్ధుల్ని చేసింది. ఈ సందర్భంగా చిన్నారి ఆరాధ్యను ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి సీతక్క అభినందించారు. కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ పాల్గొన్నారు.

నిప్పంటించుకుని మహిళ ఆత్మహత్య

కల్వకుర్తి, డిసెంబర్ 25 : నిప్పంటించుకుని మహిళా ఆత్మహత్య చేసుకన్న ఘటన కల్వకుర్తి పట్టణంలో చోటు చేసుకున్నది. కాలనీవాసులు చెప్పిన వివరాలు ప్రకారం.. పట్టణంలోని గచ్చుబావి వద్ద నివాసం ఉంటున్న వివాహిత రజియా(30) సోమవారం కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడింది. హైదరాబాద్ యూసుఫ్‌గూడకు చెందిన రజియాను కల్వకుర్తి చెందిన ఫిరోజ్‌కు ఇచ్చి నాలుగేండ్ల కింద వివాహం జరిపించారు. రజియా, ఫిరోజ్ దంపతులకు ఇద్దరు కొడుకులు ఉన్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో రజితా సోమవారం ఇంట్లో ఎవరులేని సమయంలో వంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పు అంటించుకుందన్నారు. ఆత్మహత్య విషయమై ఇప్పటివరకు ఎవ్వరు ఫిర్యాదు చేయలేదని ఎస్సై రమేశ్ తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై వివరించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

తిమ్మాజిపేట, డిసెంబర్ 25 : మండలంలోని చేగుంట గ్రామంలో మృతి చెందిన నర్సింహా కుటుంబానికి సురేందర్‌రెడ్డి తన ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయాన్ని అందజేశారు. మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఆయన స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా రూ. 10 వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో చెన్నయ్య,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

చారకొండ, డిసెంబర్ 25 : అనారోగ్యంతో బాధపడుతూ పురుగుల మందు తాగి మహిళ మృతి చెందిన ఘటన సారంబండతండాలో ఆదివారం రాత్రి చోటు చేసుకున్నది. హెచ్‌సీ నాగయ్య కథనం ప్రకారం సారంబండ తండాకు చెందిన బుజ్జి (48) ఆదివారం రాత్రిఇంట్లో పురుగులమందు తాగి అపస్మారక స్థితిలో పడింది. కల్వకుర్తి దవాఖానలో చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.

మా నాన్నను కాపాడండి సారూ..

కొల్లాపూర్, డిసెంబర్ 25: గుండెపోటుకు గురై ప్రాణాపాయస్థితిలో హైటెక్‌సిటీ మెడికవర్ దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు కొల్లాపూర్ పట్టణానికి చెందిన దగడాల సుదర్శన్‌గౌడ్‌ను కాపాడాలని ఆయన కుమారుడు రాజేశ్ గౌడ్. సోమవారం ప్రకటనలో కోరారు. తన తండ్రికి ఆరేండ్ల క్రితం గుండెపోటు రాగా స్టంట్ వేశారని, తిరిగి రెండు రోజుల క్రితం చాతీలో నొప్పిరావడంతో హైటెక్ సిటీలోని మెడికవర్ దవాఖానలో చేర్పించామన్నారు. చికిత్స కోసం ఇప్పటికే రూ. 5లక్షలు ఖర్చుఅయ్యాయని ఆరోగ్యశ్రీ కూడా లేదన్నారు. తమ ఆర్థిక పరిస్థితి బాగా లేదని దాతలు సాయం చేసి తన తండ్రి సుదర్శన్‌గౌడ్‌ను కాపాడాలని కోరారు.

అయ్యప్ప పూజలో పాల్గొన్న గువ్వల

బల్మూరు, డిసెంబర్ 25: మండలంలోని కొండనాగుల గ్రామంలో సింగిల్‌విండో మాజీ చైర్మన్ చంద్రమోహన్ ఇంట్లో నిర్వహించిన అయ్యప్పస్వామి మహా పడిపూజలో కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కరుణాకర్‌రావు, నాయకులు సుదర్శన్‌రావు, లింగం, బాలరాజు, తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి గువ్వల విరాళం

లింగాల, డిసెంబర్ 25: మండలంలోని దత్తారం గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు విరాళం అందజేసినట్లు సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి తెలిపారు. గువ్వల బాలరాజు అందజేసిన విరాళంతో సోమవారం గుడి నిర్మాణానికి స్లాబు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మకొండ జంగమ్మ, మాజీ జెడ్పీటీసీ మాకం తిరుపతయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ వెంకటగిరి, బీసీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

కొండనాగులలో పూజలో పాల్గొన్న గువ్వల

క్రీడలతో పోటీతత్వంపెరుగుతుంది

షటిల్ బ్యాడ్మింటన్‌విజే తలకుబ హుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి

కల్వకుర్తి, డిసెంబర్, 25 : క్రీడల వల్ల పోటీ తత్వం పెరగడమే కాకుండా క్రీడా స్ఫూర్తి అలవడుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి అన్నారు. వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు సోమవారం రాత్రి ముగిసాయి. ముగింపు ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్ తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 70జట్లు పాల్గొనగా అందులో మొదటి స్థానంలో పెద్దకొత్తపల్లి జట్టు నిలవగా రెండో స్థానంలో మహబూబ్‌నగర్ జట్లు నిలిచాయి. విజేతలకు నిర్వాహకులు సమకూర్చిన నగదు బహుమతితో పాటు షీల్డులను ఎమ్మెల్యే కసిరెడ్డి అందజేశారు. అతిథులను నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో డీఎస్పీ పార్థసారథి, నాయకులు విజయ్‌కుమార్ రెడ్డి, సంజీవ్, బాలు, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రకాంత్, రమాకాంత్, జంగయ్య, ఆలీ , ఎస్ఐ రమేశ్, క్రీడాకారులు శశాంక్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.